# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం । 21 । జూన్ । 2023 । పేజీలు : 10




# సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు అస్వస్థత

## కేతపల్లి పాదయాత్ర శిబిరంలో చికిత్స అందించిన వైద్యులు



**ఖమ్మం, జూన్ 20(మనం బ్యూరో) :** సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మంగళవారం సాయంత్రం అస్వస్థతకు గురయ్యారు. సూర్యాపేట నుంచి హుటాహుటిన వైద్యులు వచ్చి నకిరేకల్ నియోజకవర్గం కేతపల్లి పాదయాత్ర శిబిరం వద్ద వైద్య చికిత్సలు అందిస్తున్నారు. వడదెబ్బ కారణంగా హైఫీవర్ రావడంతో మంగళ వారం సాయంత్రం జరగాల్సిన పాదయాత్రకు విరామం ప్రకటించారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టి 96 రోజులు కా వస్తున్నది. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలన్న సంకల్పంతో భగ భగ మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా 45 డిగ్రీల ఉష్ణోగ్రతలో కూడా పాదయాత్ర చేయడం వల్ల సిఎల్పీ నేత భట్టి విక్రమార్క వడదెబ్బకు గురయ్యారు. విషయం తెలియడంతో జిల్లా కాంగ్రెస్ నేతలు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జావిద్, పోట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు హుటాహుటిన ఖమ్మం నుండి బయలు దేరి వెళ్లారు.

# మారిన ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు

## మన ఊరు-మనబడితో రూ. 5.65 కోట్లతో అభివృద్ధి పనులు

## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, జూన్ 20(మనం బ్యూరో):** ఒకప్పుడు సర్కార్ బడులంటే శిథిలమైన భవనాలు.. పెచ్చులు రాలే పైకప్పులు.. తరగతి గదుల్లో పగిలిపోయిన గచ్చులు.. తలుపులు లేని మరుగుదొడ్లే అందరికీ కనిపించేవి..అలాంటి పాఠశాలలు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'మన ఊరు- మన బడి' తో అన్ని వసతులు, సమకూరుతున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని పలు పాఠశాలల్లో మన ఊరు-మన బడి/మన బస్తీ-మన బడి కార్యక్రమం ద్వారా మొత్తం రూ. 5.65కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు రూ. 2.30 కోట్లతో చేపట్టనున్న అదనపు తరగతి గదులు, ల్యాబొరేటరీ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఖమ్మం నగరం పాండురంగాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.87.26 లక్షలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ. 62.92 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన బస్తీ మన బడి పథకం ద్వారా రూ.72.66 లక్షలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ. 34.90 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఖమ్మం నగరం నయా బజార్ లోని ప్రాథమిక పాఠశాలలో రూ.39.32లక్షలు, ఉన్నత పాఠశాలలో రూ.55.61 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఖమ్మం నగరం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో రూ.1.05 కోట్లతో నిర్మించిన నూతన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను మంత్రి ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం పాఠశాలలో వారం రోజుల్లో మూడు రోజులు రాగి జావ, మూడు రోజుల పాటు బాయిల్ ఎగ్ అమలు చేస్తున్న కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, అభ్యసనను ప్రభావితం చేసే అంశాల్లో ముఖ్యమైనది విద్య మాత్రమే అని, అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్, పేదలకు నాణ్యమైన విద్యను కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నేడు అందిస్తున్నారని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు, పాఠశాల భవనాలు, తరగతి గదులు ఆకర్షణీయంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడుతారని, ఇలా అన్ని సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచుతాయన్నారు. అన్ని వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి వాటిని విద్యార్థులు, సిబ్బంది వినియోగించుకోగలిగితే మెరుగైన ప్రమాణాలు ఉత్పన్నమవుతాయని అన్నారు. కనీస సదుపాయాలు అయిన వాటర్ ట్యాంక్, మరుగుదొడ్లు, విద్యార్థులు కూర్చునేందుకు బల్లలు, ప్రతి తరగతి గదిలో ఫ్యాన్లు, ఫర్నిచర్ సమకూరాయని, శిథిలావస్థలో ఉండే పాఠశాల ఇప్పుడు 'కార్పొరేట్' స్థాయికి చేరుకున్నాయన్నారు. 'మన ఊరు- మన బడి' కి ఎంపికైన పాఠశాలల్లో ఇప్పటికే విద్యార్థులు కూర్చునేందుకు బల్లలు, విద్యుదీకరణ డ్యూయల్ డెస్క్ బెంచీలు, డిజిటల్ స్మార్ట్క్లాస్ పరికరాలు, గ్రీన్ చాక్పీస్ 2లో..

# తొలకరి జల్లు



**చర్ల జూన్ 20(మనం న్యూస్ ) :** ఎండలతో అల్లాడిపోతున్న జనానికి తొలకరి వానలు పలకరించాయి. జూన్ మొదటి వారం గడిచిపోతున్న తొలకరి జాడ లేక గత వారం పదిరోజులుగా జనం మలమల మాడిపోతున్నారు.మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా వర్షం మొదలు కావడంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రుతుపవనాలు మందకొడిగా కదలడం వల్ల వర్షాలు కురవడంలో ఆలస్యమవుతోందని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో ఒక్కసారి వాతావరణం మారిపోయింది. ఉదయం సూర్యోదయం కాకముందే భానుడు భగ్గు మంటుడంతో జనం అల్లాడి పోతున్నారు. మే చివరి వారంలో ఎండలు కాస్త తగ్గుముఖం పట్టినా ఆ తర్వాత వాతావరణం మళ్లీ మారిపోయింది. తుఫాను ప్రభావంతో మే మూడో వారంలో కాస్త చల్లబడ్డట్టు కనిపించినా ఆ ప్రభావం నాలుగైదు రోజులు మాత్రమే కొనసాగింది.మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో నైరుతి రుతుపవనాల రాక ఆలస్యమైందని ఐఎండి ప్రకటించింది. జూన్ మొదట్లో రావాల్సిన రుతుపవనాలు నాలుగో తేదీన వస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. వారం గడిచినా రుతుపవనాల జాడ లేకుండా పోయింది. మరోవైపు సగటున 40డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో జనం ఇళ్ళలో కూడా అల్లాడిపోయారు.జూన్ ప్రవేశించి రెండు వారం గడిచిపోయినా రుతుపవనాల జాడ లేకపోవడంతో రైతులు కూడా వ్యవసాయ పనులు ప్రారంభించలేని పరిస్థితి నెలకొంది. మరో 48గంటల తర్వాత కాని రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించవని వాతావరణ శాఖ తెలిపినా అనూహ్యంగా మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలో వర్షాలు మొదలయ్యాయి. చల్లటి గాలులతో చిరు జల్లులు పలకరించాయి. ఎండ వేడి, ఉక్కపోతలతో అల్లాడిన జనాలకు వర్షం ఊరటనిచ్చింది.





# ప్రభుత్వ పాఠశాల విద్య నాణ్యం

- ఉత్తమ ఫలితాల్లో ముందంజ
- ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

వివరాలు 2లో..

# ప్రభుత్వ పాఠశాల విద్య నాణ్యం

**– ఉత్తమ ఫలితాల్లో ముందంజ**

**– ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 20 (మనంప్రతినిధి) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడమే భాగంగా మన ఊరు మనబడి పథకాన్ని చేపట్టి పాఠశాల ఆధునికరణకు శ్రీకారం చుట్టిన మహోన్నత నేత మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అని తెలంగాణ రాష్ట్ర విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు విద్యా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాధికారులతో కలిసి జ్యోతి వెలిగించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో పేద విద్యార్థుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో కార్యక్రమాలు కు శ్రీకారం చుట్టి విద్యను బలోపేతం చేయడానికి నడుం బిగించామని అందుకు ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడానికి విద్యార్థులు అధికంగా వస్తున్నారని అన్నారు. 2014 సంవత్సరంలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలు అన్నారు మన ఊరు మనబడి ద్వారా పాఠశాలకు మౌలిక వసతులతో పాటు అత్యాధునిక టాయిలెట్స్ బెంచీలు ఫర్నిచర్ విద్యుదీకరణ డైనింగ్ హాల్ సౌకర్యాలు కల్పించాలని విద్య తోటే బంగారు భవిష్యత్తు ఉంటుందని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి గుర్తింపు తేవాలని అన్నారు. అనంతరం కొత్తగూడెం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కొరకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అందుకు తగినట్లు ప్రతి పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి విద్యను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు అహర్నిశలు కృషి చేస్తున్నారని అందుకు విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్య అనేది దొంగిలించబడే వస్తువు కాదని అందుకు ప్రతి విద్యార్థి బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో చేరికలు గణనీయంగా పెరిగాయని అందుకు ఉపాధ్యాయులను అభినందించ దగ్గ విషయమని విద్యార్థిని విద్యార్థుల కోసం తల్లిదండ్రుల వలె మీరు పడుతున్న శ్రమ వారి భవిష్యత్తును బంగారు బాటలో నడిచే విధంగా చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో చేరడానికి విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు. ప్రతి పాఠశాలలో నేటి నుండి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు నోట్ బుక్స్ చదువుకు సంబంధించిన మెటీరియల్ అన్ని పంపిణీ చేస్తున్నారని అదేవిధంగా ప్రతి పాఠశాలలో పౌష్టిక ఆహారం అందిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఒక గంట ఆటవిడుపుగా విద్యార్థిని విద్యార్థులు శక్తిని పెంపొందించేందుకు జనరల్ నాలెడ్జి పెంపొందించడానికి వారికి ఇష్టమైన పుస్తకాలను అందించి వారు చదువుకునే విధంగా చూడాలని అన్నారు. మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పిల్లలు కాలేజీ స్థాయిలో ఎన్ఐటి జేఈఈ మంచి ర్యాంకులు సాధించి ఈ నెల 17 నాడు రవీంద్ర భారతిలో సన్మానం చేయించుకున్నారని అందుకు మనం వారిని స్ఫూర్తిగా తీసుకొని ఆ దిశగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు మనబడి ద్వారా 368 పాఠశాలలు బాగు చేసుకున్నామని ఈరోజు 30 పాఠశాలల వరకు ప్రారంభించామని త్వరలో మిగతా వాటిని కూడా అన్ని సౌకర్యాలతో ప్రారంభిస్తామని పిల్లల యొక్క చదువు పరంగా ఎటువంటి అవరోధాలు రాకుండా ఉపాధ్యాయుల కృషి చేయాలని అన్నారు. అనంతరం పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల మనోభావాలను తోటి విద్యార్థులు తెలుసుకొనే విధంగా అధికారులు వారిచేత చెప్పించారు.అనంతరం సంస్కృత కార్యక్రమాలు నిర్వహించి అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు వారి తల్లిదండ్రులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ సైదులు సెక్టరల్ అధికారి నాగరాజు జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని సులోచన రాణి ఐ సి డి ఎస్ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన సేవలు

**జిల్లా సంక్షేమ అధికారిణి జి.జ్యోతి**



**ఖమ్మం, జూన్ 20(మనం బ్యూరో) :** అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులకు నాణ్యతతో కూడిన సేవలందించాలని జిల్లా సంక్షేమ అధికారిణి జి.జ్యోతి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం స్ఫూర్తి సమావేశ మందిరంలో సిడిపివో, ఏసిడిపివో, మినిస్ట్రియల్ స్టాప్, పోషణ అభియాన్ సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ సేవలు లబ్ధిదారులకు చేరే విధంగా సిబ్బంది అందరూ కృషి చేయాలని తెలిపారులి. ప్రజలలో అంగన్వాడీ కేంద్రాలలో లబ్ధిదారులకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పిస్తూ ''అంగనవాడి బడిబాట'' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. అంగన్వాడీ టీచర్లు పూర్వ ప్రాథమిక విద్య పై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలని, పూర్వ ప్రాథమిక విద్య విధానం మరియు అమలు తీరుపై రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ పద్ధతిలో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, క్రమం తప్పకుండా టీచర్లు శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు. సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, రోజువారీ అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలు టీచర్ల ద్వారా ఆన్లైన్లో నమోదు చేపిస్తూ పారదర్శకంగా సేవలు అందేలా చూడాలని అన్నారు. జిల్లాలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో అన్ని విభాగాల సిబ్బంది తమ విధుల పట్ల అంకితభావంతో నిర్వర్తించాలని, అలసత్వం వహించరాదని, అనుమతి లేకుండా విధులకు గైరాజరైనట్లయితే రాష్ట్ర కమిషనర్ ఆదేశానుసారం శాఖపారమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో పెరటి తోట పెంపకాలు, పౌష్టికార విలువలపై అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలోని సిడిపివోలు, ఏసిడిపివోలు, మినిస్టీరియల్ స్టాఫ్ మరియు పోషణ అభియాన్ సిబ్బంది జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మారిన ప్రభుత్వ పాఠశాలల

(మొదటి పేజీ తరువాయి)



బోర్డులు, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, ఫర్నిచర్ అందుబాటు లోకి వచ్చాయన్నారు. ముఖ్యంగా పాఠశాలలో డిజిటల్ విద్యా విధానం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందని, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సాధించిన పురోగతి సమాజంలోని అట్టుడుగునవున్న వారికి ఉపయోగపడినప్పుడే సార్థకత అని అన్నారు. ఖమ్మం జిల్లావ్యాప్తంగా తొలివిడత 'మన ఊరు– మనబడి/ మన ఊరు– మనబస్తీ'కి మొదటి విడతగా 426 ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పరుస్తున్నామన్నారు. రాష్ట్ర సర్కార్ పనులకు కోట్ల రూపాయల నిధులు వెచ్చించిందని, ప్రతి పాఠశాలలో 12 రకాల పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. 'మన ఊరు–మన బడి' పనులు పూర్తి చేయడంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఆయా పనులను సమర్థవంతంగా నిర్వర్తించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యాధికారి సోమశేఖర్ శర్మ, అధికారులు సిబ్బందిని మంత్రి పువ్వాడ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పండుగ వాతావరణం ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొందని, పాఠశాలలు సకల సౌకర్యాలతో, ప్రయివేటు పాఠశాలల కంటే గొప్పగా పునఃప్రారంభం అయ్యాయన్నారు. మంచి పెయింటింగ్, డ్యూయల్ డెస్క్, డిజిటల్ తరగతులు, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, టాయిలెట్ బ్లాకులు, ఇంటరాక్ట్ బ్లాక్ ప్యానెల్ లు అన్ని సౌకర్యాల కల్పన చేసినట్లు తెలిపారు. నగరంలో 90 శాతం పాఠశాలల పనులు పూర్తయినట్లు, త్వరలోనే అన్ని పనులు పూర్తయి, రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో ఉండి, ఆదర్శంగా నిలిచినట్లు ఆయన అన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు, ప్రారంభానికి ముందే పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో విద్యాశాఖ

**ప్రధానోపాచార్యులు ఎన్ శ్రీదేవి**

**తిరుమలాయపాలెం, జూన్ 20 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి కార్యక్రమాలతో విద్యాశాఖను ప్రగతి పథంలో నడుపుతున్నారని కాకరవాయి ప్రధానోపాచార్యులు ఎన్ శ్రీదేవి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలో భాగంగా నేడు 19వ రోజు విద్యా దినోత్సవ పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల విద్యాసంస్థల్లో సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాకరవాయి ప్రధానపచార్యులు జ్యోతి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే పాఠశాలలో డిజిటల్ క్లాసు రూమ్లను ప్రారంభించారు. నేటి నుంచి విద్యార్థులకు రాగిజావ ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. 30 లక్షల మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, స్కూల్ డ్రెస్సులను తెలంగాణ ప్రభుత్వం అందజేస్తుందన్నారు.మనబడి కార్యక్రమం ద్వారా ఆధునీకరించిన తరగతి గదులు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయని, ఎస్సీ ఎస్టీలకు వారి హాజరు శాతాన్ని బట్టి 3000 రూపాయల స్కాలర్షిప్ లభిస్తుందని తెలియజేశారు. అనంతరం వారు పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన మొదటి,రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, అనంతరం పాఠశాలలో నాట్య,నృత్య పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ వీరబోయిన మౌనిక, పాఠశాల చైర్మన్ గుంటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ స్థాయి ర్యాంకర్ ను అభినందించిన ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం, జూన్ 20(మనం న్యూస్) :** ఖమ్మం ఆర్జేసి డిగ్రీ కళాశాల బి కాం విభాగం లో విద్యనభ్యసిస్తు 8.89 పాయింట్లతో యూనివర్సిటీ ర్యాంక్ తో పాటు ఖమ్మం స్థాయి లో మొదటి ర్యాంక్ సాధించిన కె.మానసను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మంగళ వారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి ర్యాంక్ సాధించటం గర్వకారణం అన్నారు. గతంలో కూడా తమ విద్యార్థులు బిఎస్సి, బికాంనందు యూనివర్సిటీ మొదటిర్యాంక్ లు సాధించినట్లు తెలిపారు. దీనికి క్రమశిక్షణ, నిబద్ధత తో కూడిన తమ విద్యా బొదనే కారణమని తెలిపారు. భవిష్యత్ లోనూ ఈ తరహా ఫలితాలు సాధించేందుకు యాజమాన్యం కార్యా చరణ ను రూపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ అలవాల లింగయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో మహిళా దినోత్సవం



**ఖమ్మం, జూన్ 20(మనం న్యూస్) :** ప్రభుత్వ మహిళా కళాశాలలో విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రామమోహనరావు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మహిళలకు సంబంధించిన పథకాలను అందిపుచ్చుకొని ఎదగాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషిని కొనియాడుతూ విద్యార్థులు సాధికారతను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా సాహితీ సాంస్కృతిక కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమెంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రాకేష్ శ్రీరామ, తెలుగు విభాగం డాక్టర్ మార్జియాన, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామ కుమారస్వామి, డా.కె .పద్మారాణి, పి. కృష్ణవేణి, కె.ఇందిర, డా. చరిత్ర రామారావు, శ్రీను, యాదగిరి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగే కాలేజీ అధ్యాపకుల, ప్రిన్సిపాళ్ల సన్మాన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి, కామర్స్ అధ్యాపకులు డా. పి.రాజిరెడ్డి ఉత్తమ ప్రిన్సిపాల్ అధ్యాపకులుగా మంత్రి పువ్వాడ, కలెక్టర్ చేతుల మీదుగా సన్మానాన్ని పొందారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపిపి శంకుస్థాపన

**తల్లాడ జూన్ 20,(మనం న్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో గౌరవ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సహకారంతో ఎస్డిఎఫ్ నిధుల నుండి సుమారు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో కూడిన సీసీ రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఉదయం అన్నారుగూడెంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు చేపట్టారు..అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సిసి రోడ్డు నిర్మాణం గోపిశెట్టి వెంకటేశ్వర్లు ఇంటి నుండి గోపిశెట్టి బాబు ఇంటి వరకు జరగనున్నట్లు ఆయన తెలియజేశారు ఇప్పటికే గ్రామంలో 70 శాతం రోడ్లు శాసనసభ్యులు వెంకట వీరయ్య సహకారంతో నిర్మించుకున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,ఆ పార్టీ సీనియర్ నాయకులు సుంకర రోశయ్య,బీసీ సెల్ నాయకులు తోట శ్రీనివాసరావు,స్థానికులు నాగేశ్వరరావు,తోట వెంకటేశ్వర్లు,నరసింహారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..

### అన్నారుగూడెం సర్పంచ్ మారెళ్ళ మమత..

**తల్లాడ, జూన్ 20 ,(మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత అన్నారు. మంగళవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆమె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకలకు హాజరై మాట్లాడారు. అన్నారుగూడెం పాఠశాలకు ఉత్తమ అవార్డు రావడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు అనేక సౌకర్యాలను కల్పిస్తుందని, విద్యార్థులు కూడా మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచిని విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, సెక్రెటరీ పొరళ్ళ వేణు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## చారిని సన్మానించిన ఎమ్మెల్యే

**ఏన్కూరు, జూన్ 20(మనం న్యూస్):** గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతిలో ప్రవేశాలకు శిక్షణ ఇస్తూ, ఎంతోమంది విద్యార్థులకు సీట్లు వచ్చే విధంగా కృషిచేసిన మండల పరిధిలోని తూతకలింగన్నపేట గ్రామానికి చెందిన జుజ్జూరి కృష్ణమాచారిని మంగళవారం వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ఘనంగా సన్మానించారు. విద్య దినోత్సవం సందర్భంగా ఏన్కూరులోని గురుకుల విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన కృష్ణమాచారి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, వారి కృషి అభినందనీయమన్నారు.



# విద్యా దినోత్సవ వేడుకల్లో ఎంఎల్ఏ సండ్ర

**తల్లాడ జూన్ 20 ,(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని విద్యాదినోత్సవ సందర్భంగా తల్లాడ మండలం,రెడ్డిగూడెం మల్లారం గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన తరగతి గదులను, గ్రంధాలయాలను ప్రారంభించారు. విద్యాదినోత్సవ సందర్భంగా నేటినుండి ప్రారంభమైన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పాటు రాగిజావను చిన్నారులకు అందజేసి ప్రారంభించారు. విద్యార్థులకు నూతన ఏకరూప దుస్తులను, నూతన పాఠ్యపుస్తకాలను అందజేసి పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం లోఎంపీపీ దొడ్డ. శ్రీనివాసరావు,సర్పంచ్ లు దుగ్గిదేవర. సామ్రాజ్యం, బద్దం. నిర్మల,రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర.వెంకటలాల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి. భద్రరాజు, ఎంపిడిఓ రవీంద్ర రెడ్డి, ఎంఇఓ దామోదర ప్రసాద్, ఎస్ఐ పి. సురేష్, జోనల్ చైర్మన్స్ దగ్గుల. శ్రీనివాసరెడ్డి, బద్దం. కోటిరెడ్డి,దిరిసాల. దాసురావు, మాజీ సర్పంచ్ మువ్వా. మురళి,ఉద్యమ నాయకులు బొడ్డు. వెంకటేశ్వర రావు, సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కోడూరి. వీరకృష్ణ,పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్,మాజీ ఎంపీపీ కాంపెల్లి. రాము,సొసైటీ డైరెక్టర్ కటికి. నరసింహారావు,సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల. సత్యం, బి. ఆర్. యస్ గ్రామ నాయకులు తూట రి. వెంకటి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు






# రైతాంగం సమస్యలన్నీ ప్రభుత్వం పరిష్కరించాలి

### అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం( ఏఐపీకేఎస్ ) డిమాండ్

**తిరుమలాయపాలెం, జూన్ 20 (మనం న్యూస్):** ఖరీఫ్ సీజన్లో కౌలు రైతులతో సహా రైతాంగానికి అవసరమైన వడ్డీ లేకుండా రుణాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పరికరాలు ఉచితంగా సకాలంలో అందించాలని మంగళవారం తిరుమలాయ పాలెం మండల తాహ సిల్దారుకు అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏ ఐ పి కె ఎస్ )ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ పి కె ఎస్ మండల అధ్యక్షులు మండల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణ సౌకర్యం,సబ్సిడీలు ఒక హక్కుగా ప్రభుత్వం గుర్తించాలని రాష్ట్రంలో రుణమాఫీని ఒకేసారి చేయాలని,వడ్డీ లేని కొత్త రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పంటలన్నింటికీ కనీసం మద్దతుధరలు స్వామినాథన్ సిఫారసు ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రాతిపదిక నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమగ్ర పంటల భీమా పంటలన్నింటికీ వర్తింప చేయాలని,నష్టం ఎంత జరిగినా రైతుకు చెల్లించాలని,ఇప్పుడున్న ఆటంకకరమైన నిబంధనలు మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. నకిలీ విత్తన వ్యాపారుల పై కఠినంగా చర్యలు తీసుకోవాలని, పోడు సాగుదారులందరికి హక్కులు కల్పించి రైతుబంధు ఇవ్వాలని, రబీ సీజన్లో నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు వరి మరియు ఇతర పంటలకు పండ్ల తోటలకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని వ్యవసాయ మార్కెట్లలో సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షులు భానోత్ శంకర్ ఎడ్లపల్లి నవీను, బిళ్లగిరి వెంకటేశ్వర్లు,మీగడ సత్యం,దొడ్డా వెంకన్న,కాంపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కరించాలని 26న ధర్నా : సిపిఎం

**తిరుమలాయపాలెం, జూన్ 20 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలో కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని అట్లాగే సాదాబైనామ కోసం పట్టా పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు పడిగాపులు కాస్తున్న పని కావటం లేదని ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కాళీ జాగా ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇండ్లు మంజూరు చేయాలని పాత పెంకుటిల్ల స్థానంలో కాలనీ ఇల్లు మంజూరు చేయాలని రుణమాఫీ చేయాలని కోరుతూ మండలంలో 26వ తారీఖున మండల కేంద్రంలో భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలిపారు. సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం దొండేటి నిర్మల్ రావు అధ్యక్షతన జరిగింది. అనంతరం శ్రీను మాట్లాడుతూ భక్త రామదాసు నీళ్లు ప్రాజెక్టు ద్వారా చెరువులు నింపాలని అనేక ఆందోళన నిర్వహించిన పట్టించుకునే నాధుడే లేడని మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్ ఇవ్వాలని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని అనేక పోరాటాలు చేసిన పట్టించుకోవటం లేదని అందుకోసం ఈనెల 26 తారీఖున భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పప్పుల ప్రసాద్ నాగాటి సురేష్ రామనబోయిన రవి అంగడి వీరస్వామి కొమ్ము నాగేశ్వరరావు రేపాగుల వెంకన్న పిట్టల పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా విద్యాదినోత్సవ వేడుకలు

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా

**ములకలపల్లి, జూన్ 20(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవం సందర్భంగా మన ఊరు-మన బడి పథకం క్రింద అభివృద్ధి చేసిన పలు కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా మండల పరిధిలోని పొగళ్లపల్లి గ్రామంలో 14లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.అనంతరం ఒడ్డు రామారంలో 21లక్షలతో మన ఊరూ మన బడి పథకం క్రింద అభివృద్ధి చేసిన కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆనందంగా గడిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ఘనంగా నిర్వహించిన తెలంగాణ విద్యాదినోత్సవ వేడుకల్లో మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, గురుకులాల అభివృద్ధి గురించి చిత్ర రూపంలో ప్రదర్శించారు.



విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేశారు. ఇంటర్ ద్వితీయ సంసవత్సరం చదువుతున్న సృజన ముఖ్యమంత్రి కేసీఆర్ గెట్ అప్ వేసి అద్భుతంగా ప్రదర్శించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ,మండల అధ్యక్షులు,ఎంపిటిసి లు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,మండల నాయకులు,నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



## పీపుల్స్ మార్చ్ పాదయాత్ర లో పినపాక కాంగ్రెస్ నాయకులు

### పాదయాత్ర కు ప్రజలనుండి విశేష స్పందన

### కాంగ్రెస్ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు

**మణుగూరు, జూన్ 20 (మనం న్యూస్) :** పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, మణుగూరు మండల అధ్యక్షులు మంగళవారం సూర్యాపేట జిల్లా నకిరేకల్ నియోజకవర్గం కేతుపల్లి గ్రామం లో జరుగుతున్న సీఎల్పీ నేత మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కి సంఘీభావం తెలిపారు. పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ పాదయాత్ర లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య తో పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరావు పాల్గొని శాలువాతో సత్కారించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, మణుగూరు టౌన్ నాయకులు బోనగిరి శివ, మన్నె (శ్రీనివాసరావు) మధు, యువజన నాయకులు కలబోయిన నాగరాజు పాదయాత్రలో పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**మధిర,జూన్20(మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలం రామచంద్రాపురంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ దేవరకొండ శిరీష శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ , స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు , టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పులి శిరీష , మెంబర్లు రోశయ్య , నిర్మల , చిన్నం రాము , పవన్ , బాలరాజు ,దానయ్య , డివిఆర్ , కొండా, రాజా , నాగేశ్వరావు , భాస్కర్ , బాబురావు , రవి ,విజయ్ బాబు, సుధీర్ బాబు , తదితరులు పాల్గొన్నారు.



## యువ భారత శక్తి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

**దమ్మపేట, జూన్ 20(మనం న్యూస్) :** మండలంలోని మల్లారం గ్రామంలో యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఇన్‌ఛార్జి పాల గడి నాగేంద్రబాబు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో విద్య ఒక్కటే జీవితాన్ని మార్చి ఉన్నత స్థితిలోకి తీసుకు వెళుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తమ వంతు సహాయం చేయాలని రాత పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడానికి సహాయం అందించిన సులోచనకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో దశదినకర్మలకు బియ్యం టిక్కి అందజేత

**ఆళ్లపల్లి జూన్ 20 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని మర్కోడు గ్రామానికి చెందిన కొమరం రామనాథం ఇటీవలే మృతి చెందగా దశదినకర్మలకు సహాయర్థంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్ట విజయ గాంధీ 25 కేజీల బియ్యం టిక్కీ అందించగా స్థానిక కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి చిరంజీవి, మండల యువజన నాయకులు వెంకటేష్ , చేతుల మీదుగా ఆ కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి రమేష్, చంద్రం, కొరం నారాయణ, బుచ్చిమల్లు, కొమరం నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## బీసీల లక్ష రూపాయలు లోన్‌కు వయో పరిమితిని సడలించాలి



**బూర్గంపహాడ్, జూన్ 20 (మనం న్యూస్) :** ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన బీసీ కుల, చేతి వృత్తిదారులకు లక్ష రూపాయల పథకం, దరఖాస్తుదారులకు వయోపరిమితి సడలించాలిని సిపిఐ (ఎమ్ ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ నాయకులు డి పున్నంచంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటున్నా వారికి 63 సంవత్సరాలకు రిటైర్మెంట్ ని ప్రకటించింది కానీ, కుల, చేతి వృత్తి పనిచేసి జీవనం సాగించే వారికి 55 సంవత్సరాల వరకు మాత్రమే ధరఖాస్తులు చేసుకోవాలి అని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దీని వలన వారికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో బిజీగా ఉండటంతో దరఖాస్తుదారులకు కావలసిన కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందడానికి ఆలస్యం అవుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, దరఖాస్తుదారులకు వయసుతో నిమిత్తం లేకుండా అర్హులైన వారందరికీ సమయాన్ని పొడిగించి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు.

## ప్రతి పాఠశాలలో ఘనంగా విద్యాదినోత్సవం...



**అన్నపురెడ్డిపల్లి జూన్ 20 (మనం న్యూస్ ):** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రంలో మనఊరు మనబడి కింద 56 లక్ష రూపాయలు పాఠశాలల అభివృద్ధికి కేటాయించడం జరిగిందని, కార్పొరేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, విద్యార్థులకు రాగిజావ తో పాటు మధ్యాహ్న భోజనం, రెండు చేతుల దుస్తులు,ఉచితంగా పాఠ్య పుస్తకాలు, ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలో అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు పాఠ్య బోధన చేయడం జరుగుతుందన్నారు. అలాగే రెండు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సున్నం లలిత, జడ్పిటిసి భారత లావణ్య, ఎంఈఓ సత్తెనపల్లి సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వర్లు, వీరబోయిన వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు, పాల్గొన్నారు.

## 26 నుండి రైతుబంధు విడుదల

### జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు



**దమ్మపేట, జూన్ 20(మనం న్యూస్) :** ఈ నెల 26వ తేదీ నుండి రైతు బందు 11 వ విడత ఎకరాకు ఐదు వేల రూపాయలు నేరుగా రైతు ఖాతాలో జమచేయుటకు జరుగుతుందని జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రావు జోగేశ్వరరావు పేర్కొన్నారు. రైతులు గతంలో లాగ బ్యాంక్ కి సంబంధించిన ఏవైనా పొరపాట్లు ఉండిన యెడల మీ క్లస్టర్ వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి సరిచూచుకోగలరని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ కళాశాలలో ఘనంగా విద్యాదినోత్సవం




**భద్రాచలం ,జూన్ 20 (మనం న్యూస్):** పట్టణంలోని జూనియర్ కళాశాల తెలంగాణ దశాబ్ది ఉత్స పాలలో విద్యా దినోత్సవాన్ని పురస్కరించు కొని కళాశాల ప్రిన్సిపాల్ సిహె.కృష్ణ వేణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కళాశాల నివేదికలో 2014 నుంచి కళాశాల సాధించిన ప్రగతి గురించి వివరించారు. అనంతరము అధ్యాపకులు,విద్యార్థిని, విద్యార్థులు తెలంగాణ ప్రగతిని గూర్చి మాట్లాడము జరిగింది. ఈ కార్యక్రమమును పురస్కరించుకొని కళాశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నాటి విజేతలకు బహుమతులు ప్రధానం చేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్యా దినోత్సవం

**మధిర, జూన్20(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో మంగళవారం తెలంగాణ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే.రవికుమార్, జి. అరుణ, డాక్టర్ ఎస్. ఇందిర, డాక్టర్ పి. సుజాత జి .అఫ్జల్, రవికుమార్, హరినాథ్ బాబు, పుణ్యవతి, సునీల్, నాగలక్ష్మి పాల్గొన్నారు. తెలంగాణ విద్యా దినోత్సవం లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర అభివృద్ధికి సహకరిస్తున్న పెద్దలు, శ్రేయోభిలాషులు, హితులు, సన్నిహితులు అందరికీ కూడా కూడా కళాశాల తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాధవరపు నాగేశ్వరావు , ఎస్ లక్ష్మీపతి రావు , కృపానందం , లక్ష్మీ మేడం, కోటి రెడ్డి , చెడే శ్రీనివాస్ , పోలే సుధాకర్ , సంగమేశ్వర రావు, ఇమ్మడి శ్రీను, ఎస్ ఉమామహేశ్వరరావు, వరదరాజన్ జి. చందర్ రావు, పి. దేవ ప్రియుడు, నారాయణరావు, కే. వెంకటేశ్వరరావు, ఎం.అశోక్ కు కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో వారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు



అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిర అభివృద్ధి పథంలో నడుస్తుందని ఈ కళాశాలలో ప్రస్తుతం దోస్త్ ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నాయని, విద్యార్థులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని కళాశాలలో అడ్మిషన్ పొందాలని తెలియజేశారు. సన్మాన గ్రహీతలు అందరూ కూడా కళాశాల అభివృద్ధికి తాము చేస్తున్న కృషిని కొనసాగిస్తామని తెలియజేశారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

## సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి




**మధిర, జూన్20(మనం న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఐక్య ప్రజా సంఘాల, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ప్రతిభ భాగంగా మధిర పట్టణ,మండల కమిటీ ఆధ్వర్యంలో మధిర తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, సమస్యలతో కూడిన వినతి పత్రాలను తహశీల్దార్‌కు అందించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 10 సంవత్సరాలు పరిపాలించిన పేదవాడికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇంతవరకు ఇవ్వలేదని, ఇప్పటికైనా ఇండ్ల స్థలం లేని వారికి ఇండ్లు స్థలం ఇచ్చి కేంద్ర ప్రభుత్వం పది లక్షల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందించాలని, లేనిపక్షంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి, గ్రామ కంఠం,, అసైన్మెంట్ భూమి ఎక్కడ ఉందో గుర్తించి పేదవారికి అందజేస్తామన్నారు. 57 సంవత్సరాల నిండిన వారికి ప్రతి ఒక్కరికి నూతన పింఛన్ విధానాన్ని అమలు పరచాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి కొత్త పేర్లను చేర్చాలన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని, రైతులకు ఇచ్చే సబ్సిడీలు అందించాలని, దళిత బంధు పథకాన్ని దళితులకు అందరికీ అందించాలని, బీసీలకు ఇచ్చే లక్ష రూపాయల రుణ ఆన్లైన్ డేట్ పెంచాలని,బీసీలకు ఇచ్చే లక్ష రూపాయలు బీసీ లందరికీ అందించాలని, మధిరలోలో సివిల్ సప్లై గోడౌన్స్ నిర్మించాలని, సిమెంట్ రోడ్ల,డ్రైనేజీ వేస్తున్న నిర్మించాలని, పందులు, కుక్కలను నిర్మూలించాలని , ఖళీ ప్లాట్లు చెత్తాచెదారంతో ఉండటం వల్ల దోమల విపరీతంగా చేరి మలేరియా లాంటి భయంకర వ్యాధులు వస్తున్నాయన్నారు. ఖళీ స్థలాల్లో ఉన్న కంపెనీ కొట్టించి శుభ్రం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు, మండల కన్వీనర్ పడకంటి మురళి, ఐద్వా జిల్లా నాయకులు మండవ ఫణీంద్ర కుమారి, రైతు సంఘం జిల్లా నాయకులు మందా సైదులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, వివిధప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నారా భవనేశ్వరి జన్మదిన వేడుకలు

**మధిర,జూన్20(మనం న్యూస్):** మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మధిర టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మల్లాది హనుమంతరావు, చెరుకూరి కృష్ణారావుల అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు కుమారె నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలతో నివాళి అర్పించి తదుపరి కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీకి సేవలు అందిస్తున్న మహిళలు రాష్ట్ర మహిళా కార్యదర్శి మేడేపల్లి రాణి, కౌన్సిలర్ వీరమాచినేని నాగ సులోచన, సీనియర్ నాయకురాలు మన్నేపల్లి రత్నకుమారి, కోనేరు రాణి లకు చీర, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ–హెరిటేజ్ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ గా , ఎన్టీఆర్ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ గా, అనేక సేవలు అందించారు అని కొనియాడారు. అనంతరం రాష్ట్ర ఐటీడీపీ జనరల్ సెక్రెటరీ వేమూరి సునీల్ కుమార్ సౌజన్యంతో మధిర ఆర్.కె.ఫౌండేషన్ లోని అనాధలకు అన్నదానం, పండ్లు పంచడం జరిగింది. ఈ



సందర్భంగా ఆర్.కె.ఫౌండేషన్ నిర్వాహకులు డోర్నాల రామకృష్ణ, జ్యోతి దంపతులను డా.రామనాథం సన్మానించారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, మధిర రూరల్ మండల్ కన్వీనర్ మారేడు పుల్లారావు, రాష్ట్ర నాయకులు మైనేడ్ జగన్మోహన్రావు, కౌన్సిలర్లు వంకాయలపాటి వెంకట నాగేశ్వరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు గడ్డం రమేష్, వట్టికొండ మోహన్రావు, మేడా వెంకటేశ్వరరావు, పాశం రామనాథం, నాగులవంచ శ్రీనివాసరావు, వాసిరెడ్డి ఈశ్వర్, గొల్లమందల ఏసోబు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు సకల సౌకర్యాలు కల్పించాలి

## బిఎస్‌పి పాలేరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు



**తిరుమలాయపాలెం, జూన్ 20 (మనం న్యూస్):** మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో ఉపాధి హామీ పథకం చేస్తున్న కూలీలు దగ్గరకు బిఎస్‌పి పాలేరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ అల్లిక వెంకటేశ్వర్లు వెళ్లి కూలీలతో మాట్లాడారు. ఎర్రటి ఎండల్లో పనిచేస్తున్నప్పటికీ ఉపాధి కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు నీడకోసం టెంట్స్ సౌకర్యాలు కల్పించాలని, ఓ.అర్.ఎస్, మజ్జిగ ప్యాకేట్స్ ప్రభుత్వం పంపిణీ చేయాలని,,అలాగే ఆటో సౌకర్యం పని స్థలం వద్దకు కల్పించాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు. వెన్న బోయిన రమేష్, కొలిచలం శ్రీనివాస్ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్య దినోత్సవ వేడుకలు



**మధిర,జూన్ 20(మనం న్యూస్):** తెలంగాణా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయపథాక ఆవిష్కరణ అనంతరం దశాబ్ద కాలంలో తెలంగాణ సాధించిన అభివృద్ధిని ప్రిన్సిపాల్ ఎన్ రమణారెడ్డి వివరించారు. అనంతరం జేఈఈ మెయిన్స్ , ఎంసెట్, ఇంటర్మీడియట్ లో మంచి ప్రగతిని చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు అందించి,వారిని అభినందించడంతోపాటుగా విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమాంలో సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలపై అవగాహన కల్పించాలి

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి



**తిరుమలాయపాలెం, జూన్ 20 (మనం న్యూస్) :** రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ పైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవీ పాలేరు నియోజకవర్గం వ్యాపితం గా విస్తృతము గా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగం గా మంగళవారం పాలేరు నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి , కూసుమంచి మండలాల్లోని ఆయా గ్రామాల లో యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల తో నాయకులతో సమావేశం నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు. క్విజ్ కాంపిటేషన్ లో ఏ విధం గా రిజిస్టర్ అవ్వాలో డెమో ఇప్పించారు. ప్రతి గ్రామం లో ఆయా గ్రామ నాయకులు వారి వారి గ్రామాలలో ఉన్న చదువుకున్న 35 సంవత్సరాల లోపు వయస్సు వున్న వారి ని అందరిని ఈ క్విజ్ పోటీలలో పాల్గొనే లా ప్రోత్సహించాలని కోరారు. 7661899899 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి ఈ పోటీలకు సంబంధించిన లింక్ ను పొంది లింక్ లో ఉన్న వివరాలను మీ మొబైల్ ద్వారా పంపి ఆన్లైన్ క్విజ్ లో భాగస్వాములు అయ్యి అనేక బహుమతులను గెలుచుకోవాలని కోరారు.

# పలు కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం



**కరకగూడెం, జూన్ 20 (మనం న్యూస్):** కరకగూడెం మండలం,పద్మాపురం గ్రామానికి చెందిన కోరగట్ల సురేందర్ ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన సందర్భంగా దశాధినకర్మలు నిమిత్తం కుటుంబసభ్యులైన కోరగట్ల సూర్యకాంతకి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ సమక్షంలో.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ్ గాంధీ సమన్వయంతో బియ్యం కొంత ఆర్థికసహాయం అందించడం జరిగింది. అనంతరం గొట్టం వారి గుంపు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన బోడా రాము కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో..స్థానిక కాంగ్రెస్ నాయకులు,బట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు,మణుగూరు మండల కాంగ్రెస్ నాయకులు జానపాటి వేణు –యువజన కాంగ్రెస్ నాయకులు ఇర్పా శ్రావణ్–పార్టీ సోషల్ మీడియా సభ్యులు సయ్యద్ ఉమర్–స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడితో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు : రేగా కాంతారావు

**కరకగూడెం, జూన్ 20 (మనం న్యూస్):** కరకగూడెం మండలం లోని భట్టుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా సుమారు 27 లక్షల 84 వేల అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులతో కలిసి ప్రారంభోత్సవం చేయడం జరిగింది, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.సిఎం కేసీఆర్ నాయకత్వంలో అందరికీ విద్యలో భాగంగా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారు అన్నారు అన్ని వర్గాల వారికి నాణ్యమైన ఉచిత విద్యను అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని తెలిపారు.తెలంగాణలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు, రాష్ట్రంలో ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థిల కు నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 7,289 కోట్లను మంజూరు చేసింది అని ఆయన గుర్తు చేశారు పాఠశాలల్లో 12 రకాల మౌలిక వసతులు మరమ్మత్తుల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో పోటీపడే విధంగా ఉండాలని ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లల్లో ఎలాంటి వసతులు ఉంటాయో ప్రభుత్వ పాఠశాలలో కూడా





అలాంటి వసతులు ఉండాలని ఉద్దేశంతో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఆయన గుర్తు చేశారు.గతంలో ఏ ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ప్రభుత్వ పాఠశాల కళాశాలలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, ఎంఈఓ వీరస్వామి, స్థానిక సర్పంచ్ తోలెం నాగేశ్వరావు, మండల నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## పోడు భూముల పట్టాలు అన్ని కులాలకు ఇవ్వాలి : బొమ్మెర శ్రీనివాస్..

**కరకగూడెం, జూన్ 20 (మనం న్యూస్):**తహసిల్దార్ కు వినతి పత్రం పోడు రైతులకు కొందరికే కాదు పేద రైతులందరికీ హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకోవాలి.షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కరకగూడెం గ్రామపంచాయతీ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు మెయిన్ రోడ్డులో పెద్ద ఎత్తున ప్రదర్శన నినాదాలు చేస్తూ మండల తాసిల్దార్ కార్యాలయం వరకు చేరుకొని కార్యాలయంలో తాసిల్దార్ అందుబాటులో లేనందున ఆర్ఐ కి వినతి పత్రం అందజేశారు.. ఈ ఈ సందర్భంగా షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి (ఎస్సీ హెచ్ పి ఎల్) వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడుతూ. పోడుభూమి రైతులకు కోందరికి ఇచ్చి మరి కొందరిని నిరాశకు గురి చేయవద్దని ముఖ్యంగా ఎస్సీ కులాల పేద రైతులకు అక్కుపత్రాలు ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తరతరాల సాగు భూములకు గత ప్రభుత్వాలు బ్యాంకుల్లో పంట రుణాలు ఇచ్చినారు. వాటికి తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు రైతు బీమా రైతు రుణం అమలు చేయాలి. దళితుల కోసం ప్రవేశపెట్టిన మూడు ఎకరాల భూమి పథకం అమలు చేయాలి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాల కార్పొరేషన్ రుణాలు ఏ ఏడాదికి ఆఏడాది బడ్జెట్ రుణాలు



విడుదల చేయాలి. దళిత బంధు పథకం నిరుద్యోగులకు నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి. ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం పిచ్చి ఇంటికి రూ10 లక్షల మంజూరు చేయాలి. ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి (ఎస్సీ హెచ్ పి ఎల్) వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్. రాష్ట్ర జిల్లా నాయకులు రజిని అంబేద్కర్, బొమ్మెర యాకోబు, అయితేపత్ర నాగరాజు, బోడ ముత్తయ్య, బొమ్మెర రాములు, నైనారపు మల్లయ్య, రామకృష్ణ, సమ్మయ్య పాల్గొన్నారు

## ఐసిడిఎస్ ను పరిరక్షించాలి

**సత్తుపల్లి టౌన్, జూన్ 20 ( మనం న్యూస్ ):** ఈ నెల 16వ తారీఖున ఆదిలాబాద్ లో ప్రారంభమైన జీప్ జాతా 25వ తారీఖున సత్తుపల్లి పట్టణానికి చేరుకుంటుందని, అంగన్వాడి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు పేర్కొన్నారు. స్థానిక రావి వీర వెంకయ్య భవనంలో సిఐటియు సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగుల జనరల్ బాడీసమావేశం, షకీలా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఐసిడిఎస్ కు బడ్జెట్లో నిధులు కేటాయించాలని, అంగన్వాడీ ఉద్యోగులకు 26 వేల రూపాయలు ఇవ్వాలని,



సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, 45వ ఐఎఫ్సి సిఫారసు అమలు చేయాలని, ఐసిడిఎస్ కు ప్రమాదకరమైన 20 20 నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని, రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సమస్యలు అన్నిటిని పరిష్కారం చేయాలని కోరారు. సిఐటియు పట్టణ కార్యదర్శి కోలిక పోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ, అంగన్వాడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల తక్షణం పరిష్కారం చేయటం కోసం జరుగుతున్న యాత్రను దిగ్విజయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు ఉదయశ్రీ, విజయలక్ష్మి,, రామేశ్వరీ, నాగలక్ష్మి, నాగేంద్ర, బసవమ్మా, లక్ష్మి సంధ్యారాణి రాజ్యలక్ష్మి,పాల్గొన్నారు

## అభివృద్ధి మాంత్రికునికి అరుదైన బహుమతి అందజేత

**ఆళ్లపల్లి , జూన్ 20 (మనం న్యూస్):** మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అతాహార్ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని మంగళవారం తన, స్వగ్రామమైన గండగులపల్లిలో నీ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తన అభిమాన నాయకుడు అభివృద్ధి ప్రదాత కు రెండు అడుగుల చక్కపై అపురూపంగా తయారు చేసిన సాయిబాబా విగ్రహాన్ని అతహార్ తుమ్మల నాగేశ్వరరావుకి బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా శిల్ప నైపుణ్యంతో అద్భుతంగా విగ్రహ తయారు చేసిన ఆళ్లపల్లి సూర్య రిపోర్టర్ సదానందాను, బహుమతిగా ఇచ్చిన అతహర్ ను, శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆళ్లపల్లి గుండాల మండలాల్లో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను విలేకరులకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను తన దృష్టికి తీసుకెళ్లగా వాటిని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకవెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. త్వరలో ఆళ్లపల్లి మండలానికి వచ్చేందుకు ప్రయత్నిస్తానని అతహారకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు సీనియర్ నాయకులు కనగాల పేరయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ లు గౌరిశెట్టి సత్యనారాయణ, నల్లమాసు రాజన్న, నాయకులు ప్రభు నాథ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ ఆళ్ళపల్లి యువజన నాయకులు సయ్యద్ ఆరీఫ్, ఆళ్లపల్లి పాత్రికేయులు పరమ ప్రభాకర్, మహమ్మద్ ఫయీామ్, తాళ్లపల్లి శ్రావణ్, తాళ్లపల్లి శేఖర్, అంబోజు ప్రవీణ్, పాల్గొన్నారు.



## మండల వడ్డెరుల సమగ్ర సర్వే ..

**కరకగూడెం, జూన్ 20(మనం న్యూస్):**తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు, చైర్మన్ శివరాత్రి ఐలుమల్లు ఆదేశాల మేరకు.రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్, పినపాక నియోజక వర్గ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ కరకగూడెం మండల అధ్యక్షులు శివరాత్రి మధు ఆధ్వర్యంలో వడ్డెర సంఘం సమగ్ర సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం మన రాష్టంలో వడ్డెరులు నలభై లక్షలు పై చీలకు ఉన్న మన రాష్ట్ర ప్రభుత్వం మమ్ములను గుర్తించక మూడు లేదా నాలుగు లక్షల మందిమి ఉన్నట్టు చూపిస్తుంది ఈ సర్వే ధ్వారా మా వడ్డెరుల జనాభా ఎంత ఉన్నామనేది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం సర్వే నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల ఉపాధ్యక్షుడు సూర ఉప్పలయ్య, పినపాక నియోజక వర్గ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సంతోష్, గ్రామ పెద్ద మనుషులు గిరిశెట్టి బుచ్చయ్య, సూర ఉప్పలయ్య,సూర వెంకన్న, సూర కోటేశ్వర రావు, ఓర్సు మల్లయ్య, బొంత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కలుషిత నీరు తాగి 20 మందికి అస్వస్థత.....!

**భద్రాచలం, జూన్ 20( మనం న్యూస్):** భద్రాచలం పట్టణంలోని ఏ ఎస్ ఆర్ కాలనీ ,జగదీష్ కాలనీ లో సుమారు 20 మందికి వాంతులు, విరోచనాలతో అస్వస్థకు గురైనట్లు తెలిసింది. వీరు గోదావరి పైపు లైన్ ద్వారా వచ్చిన మంచినీరు త్రాగటం వలన అనారోగ్యానికి గురైనట్లు బాధితులు తెలుపుతున్నారు. సోమవారం నాడు గోవదారి జలాలు ప్రతి ఇంటికి నల్ల ద్వారా అందుతున్న సంగతి తెలిసిందే. కాలనీలలో ఒకచోట పైప్ లైన్ పగిలి డ్రైనేజీ నీరు కలిసి కలుషితం అయినట్లు స్థానికులు చెబుతున్నారు. అడిషనల్ డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో నీతిని పరీక్షకు పంపినట్లు స్థానిక ఏఎన్ఎం సుజాత తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల కాటన్ బ్యాగుల పంపిణీ

**భద్రాచలం జూన్ 20 (మనం న్యూస్)** భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశం మేరకు భద్రాచలం పట్టణంలోని కొత్త మార్కెట్ మంగళవారపు వారపు సంతలో ప్రజలు అత్యధికంగా వాడే ప్లాస్టిక్ కవర్ వాడకాన్ని తగ్గించాలని ఉద్దేశంతో, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంబటి మణికంఠ ఆధ్వర్యంలో భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య సౌజన్యంతో వారపు సంతకు వచ్చే ప్రజలకు కాటన్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మణికంఠ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులు వాడటం వలన పర్యావరణ కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతుందని, ఇప్పటికే ప్రతి ఒక్కరిలో క్యాన్సర్ లక్షణాలు పెరిగిపోతున్నాయని, మానవాళికి ఎంతో ప్రమాదమో తెలియచేసి దాని నియంత్రించడం చిన్న ప్రయత్నంగా 500 ల కాటన్ బ్యాగులు ఉచితం గా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అంబటి నాగరాజు ,సాగర్ ,ప్రశాంత్ ,అరవింద్ ,విష్ణు ,సంతోష్ ,రాము, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విద్యాదినోత్సవ సంబరాలు

**దమ్మపేట, జూన్ 20(మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మొద్దులగూడెం ఎస్సి కాలనీ పాఠశాలనందు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలలో భాగంగా పాఠశాలలో విద్యాదినోత్సవం ఘనంగా నిర్వహించటం జరిగింది. విద్యాదినోత్సవ కార్యక్రమాలలో భాగంగా పాఠశాల నందు జెండా వందనకార్యక్రమం అనంతరం కార్యక్రమ ముఖ్యఅతిథులు మొద్దులగూడెం ఎంపిటిసి సభ్యురాలు దొడ్డా నాగమణి , ఐటిడిఏ పాఠశాలల పర్యవేక్షణాధికారి కారం లక్ష్మయ్య ,పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పూచి శ్రీనివాస్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లబోతుల నాగరాజు చేతులు మీదుగా పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం వారిచే ఉచితంగా సరఫరా చేయబడిన స్కూలు యూనిఫామ్,పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు బ్యాగులను విద్యార్థులకు అందచేశారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన కనబర్చి జిల్లాలో వివిధ గురుకుల పాఠశాలలలో సీట్లు సాధించి విధ్యనభ్యసిస్తున్న 27 మంది విద్యార్థినీ,విద్యార్థులను వారి వారి తల్లిదండ్రుల సమక్షంలో శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహ ఉపాధ్యాయులు బి.లక్ పతి , ఎస్ఎంసి సభ్యులు సోయం శ్రీనివాసరావు ,గ్రామ పెద్దలు దొడ్డా నాగేశ్వర రావు గ్రామ వార్డు సభ్యులు సోయం రాజబాబు ,ఎస్ఎంసి సభ్యులు.శైలు,వెంకటలక్ష్మి, శ్రీనివాసరావు కుంచం మారేష్ ,గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొనటం జరిగింది.



## సింగరేణి కొత్తగూడెం ఏరియాలో స్వచ్ఛతా పఖ్వాడ సంధర్భంగా జ్యూట్ బ్యాగుల పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 20 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో భారత్ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ఈ నెల 16 నుండి 30 వ తేదీ వరకు జరుగు స్వచ్ఛతా పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో పని చేసే మహిళలకు ప్లాస్టిక్ ఉపయోగం తగ్గించేందుకు ఉద్దేశంతో జ్యూట్ బ్యాగులను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సంధార్భంగా కొత్తగూడెం ఏరియాలోని మహిళా ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు ఏరియా జిఎం జక్కం రమేష్ బహుమతుల ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం జక్కం రమేష్ తో పాటు, టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏజియఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణా రెడ్డి, సీనియర్ పిఓ లు జి.సుధాకర్, ఎం.మురళి, సేవ కొ ఆర్డినేటర్ సాగర్ మరియు జిఎం కార్యాలయ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపల్ ఛైర్మన్ కమిషనర్లకు అభినందన

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 20 (మనంప్రతినిధి) :** సానిటేషన్ మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విభాగంలో కొత్తగూడెం మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్ర స్థాయి అవార్డు ను సాధించి, రాష్ట్ర మంత్రి కెటిఆర్ మరియు తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరుల చేతులమీదుగా అవార్డును స్వీకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ జి రఘులను బిఆర్ఎస్, టీబీజీకేఎస్ మరియు జిల్లా మాలమహానాడు నాయకులు సబ్బారపు మధుసూదన్ తోపాటు మాలమహానాడు నాయకులు అభినందనలు తెలియజేశారు. జిల్లా మాలమహానాడు నాయకులు సబ్బారపు మధుసూదన్ రావు(చిన్ని )నేత్రుత్వంలో టీబీజీకేఎస్ కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి జె శ్రీనివాస్, టీబీజీకేఎస్ నాయకులు ఎం వెంకటరెడ్డి, మాల మహానాడు రాష్ట్ర సహాయ కార్యదర్శి కూరపాటి రవీందర్, మాలమహానాడు పట్టణ అధ్యక్షుడు సబ్బారపు నాగేందర్ (బుస్సి ),కృష్ణ, నరేష్, ప్రవీణ్ తదితరులు చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతాలక్ష్మి, కమీషనర్ జి రఘులను శాలువాలు కప్పి, పూల మొక్కలను బహూకరించి ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్స్ కొలాపురి ధర్మరాజు, వేముల ప్రసాద్, పరమేష్ యాదవ్ లను కూడా వారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అభినందించారు. ప్రస్తుత పాలకమండలి మరియు మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు, ఉద్యోగులు సమన్వయంతో, కృషితో, కొత్తగూడెం పట్టణ ప్రజల సహకారంతో ఇది సాధ్యమైందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించి కొత్తగూడెం మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రంపై నిలపాలని ఆకాంక్షించారు.



# ఇసుక మాఫియా ఆగడాలను ఎండగట్టండి

### అధికార పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులతీరు కు వ్యిరేకంగా పోరాడండి .సీపీఐ (మావోయిస్ట్) లేఖ విడుదల

**మణుగూరు జూన్ 20 (మనం న్యూస్) :** మణుగూరు మండలం కమలాపురం, మణుగూరు, అనంతారం గ్రామాల్లో ట్రాక్టర్ల సహాయంతో గోదావరిలో ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో జరిగిన యాక్సిడెంట్ లో కట్టు మల్లారం గ్రామం వద్ద యువకుడుని ఉదయం ఇసుక ట్రాక్టర్ గుద్దింది. అక్కడికక్కడే ఆ యువకుడు చనిపోయాడు. ఏమి తెలియనట్టు అక్కడ నుంచి ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ పారిపోయాడు. ఇసుక మాఫియా ఆ యువకుడికి ఎంతో కొంత ఆర్థిక సహాయం ముట్టచెప్పి చేతులు దులుపుకున్నారు. 2021 వ సంవత్సరంలో మంచర్ల మల్లయ్య అనే రైతు గేదెలు రెండిటిని ఇసుక ట్రాక్టర్ కమలాపురం గ్రామంలో గుద్దినది ఒక్క గేద విలువ రూ. 70 వేలు ఉంటుంది. రెండు గేదలు రూ. 1.40 లక్షలు ఉండాలి కానీ రెండిటికి కలిపి రూ.40వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. కమలాపురం గ్రామం పోనుగంటి బక్కయ్య బర్లు కాసుకునే వ్యక్తి వారి గేదెను కూడా తగిలిచ్చి పారిపోయారు. ట్రాక్టర్లు ఓనర్లు అందరూ కలిసి 10000 రూపాయల డబ్బులు ఆ వ్యక్తికి ఇచ్చారు.. ఇలాంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి. ప్రతిరోజు రోడ్డు మీద వాటర్ పట్టుకోకుండా ట్రాక్టర్లు పదుల సంఖ్యలో తిరుగుతుంటాయి. ఈ సంవత్సరం మే నెలలో బట్ట కన్నయ్య అనే వ్యక్తి రోడ్డుపై వాటర్ కొట్టండి అని అడిగితే ఆ వ్యక్తి పై ఇసుక మాఫియా దాడి చేసి పోలీసు కేసు పెట్టి పోలీసులతో కొట్టించారు. అదే నెలలో సాయి అనే వ్యక్తి ల్యాబ్ కుక్కను కూడా ఇసుక ట్రాక్టర్ తగిలించి పదివేల రూపాయలు ఇచ్చారు. ఇదే నెలలో కంపెనీ యువకున్ని ట్రాక్టర్ గుద్ది కలవద్దు కింద పడేశారు.. ఇప్పటివరకు ఎవరు గుద్దారు అన్నది తెలియలేదు. చనిపోయిన వ్యక్తి భార్య గర్భిణీతో ఉంది. ఎవరు గుద్దారో, ఎవరు చంపారు అనేది తెలియక అనేక ఇబ్బందులు పడుతుంది. ఈ నెలలో మాటూరు చంద్రావు అనే రైతు ఐదు గేదెలని ఏ కంపెనీ లారీ గుద్దిందో ఐదు గేదెలు అక్కడికక్కడే చనిపోయాయి. గ్రామస్తులు తిరగబడి ఎదుర్కొన్న తర్వాత ఐదు గేదెలకీ నష్ట పరిహారం రూ. 2.30 లక్షలు ఇచ్చారు. మరుసటి రోజు మోడీ నవీన్ అనే వ్యక్తి గేదెలు కూడా గుద్ది ఆగేదెలకు కూడా రూ.30 వేలు ఇచ్చారు. 2021 సంవత్సరంలో కంపెల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి నీళ్లు కొట్టి ఇసుక తోలుకోండి అని ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుంటే ఇసుక మాఫియా మరియు కూలీలు కలిసి అతని రెండు చేతులు కట్టి కొట్టి ఇరిచారు. అతనికి ఆసుపత్రిలో వైద్యం చేయించారు. ఇలా ఎన్నో సందర్భాల్లో కోళ్లు, కుక్కలు, మనుషులు చిన్న చిన్న దెబ్బలు తగిలిన వాళ్లకి డబ్బులు ఇస్తూ, వాళ్ళని బెదిరిస్తూ ఇసుక ఇసుక మాఫియా దందా యధావిధిగా కొనసాగిస్తున్నారు. ఇంత జరిగిన లోకల్ లో ఉన్న తహశీల్దార్ మరియు పోలీసు వారు. పట్టించుకోవడం లేదు. ఎందుకు పట్టించుకోవడంలేదని ఆరా తీయగా, అధికారులందరికీ ఇసుక మాఫియా ట్రాక్టర్ ఓనర్ల దగ్గర రూ.5 వేలు చొప్పున వసూలు చేసి అధికారులకు ఇస్తా ఉన్నారు. ప్రజలు ఇసుక ట్రాక్టర్లు మూలంగా అనేక ఇబ్బందులు, అవస్థలు పడతున్నారు. ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ ఉన్నారు. ఇసుక అక్రమ తరలింపులకు పాల్పడుతున్న ఇసుక మాఫియా దీనికి అండదండలు అందిస్తున్న అధికార పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులకు సహకరిస్తున్న అధికారులను నిలదీయండి. సహజ వనరుల సంరక్షణ కై పోరాడాలని ప్రజలకు పిలుపు నిస్తున్నం.అని ఏరియా కార్యదర్శి సూర్యం లేఖ ద్వారా తెలియజేశారు.

## డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ

**ఖమ్మం రూరల్ జూన్ 20(మనం న్యూస్ ):** ఖమ్మం రూరల్ మండలంలోని మంగళగూడెం లోని మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఎంపీపీ బెల్లం ఉమా జడ్పీటిసి వరప్రసాద్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల వరకు, గురుకుల పాఠశాలలు, వైద్య, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ, ఫారెస్ట్, అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ, ఫిషరీస్ విద్యాసంస్థల్లో విద్యాదినోత్సవం ప్రభుత్వం తొమ్మిదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సాధించిన విజయాలను సెలబ్రేట్ చేసుకోవడంతోపాటు 'మన ఊరు–మన బడి'కార్యక్రమంలో భాగంగా న పాఠశాల భవనాలను, నిర్మిస్తున్నామన్నారు..ఎంపీపీ బెల్లం ఉమ ఎంపీపీ ఉమ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫారాలు అందజేస్తామన్నారు. క్లాస్ ఐ నుండి 5 వరకు విద్యార్థులకు ఉచిత వర్క్బుట్లు లభిస్తాయి, విద్యార్థులకు ఉచిత నోట్బుక్లు పంపిణీ చేయబడతాయి అన్నారు..జడ్పీటిసి వరప్రసాద్ ఖమ్మం రూరల్ మండలంలోని ప్రతి స్కూల్లోని డిజిటల్ క్లాస్ ప్రారంభించడం. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో కూడా డిజిటల్ క్లాసులు విని అవకాశం ప్రతి ఒక విద్యార్థిలు అవగాహన కోసం సులభంగా చదువుకోవడం శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను కోరారు 'తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు'లో భాగంగా పాఠశాల విద్యాశాఖ పాఠశాలలో జిల్లా స్థాయిలలో కార్యాచరణ ప్రణాళికను రూపుదిద్దుకుందన్నారు.తరునంతరం విద్యార్థులతో భోజనాలు చేశారు.. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా జడ్పీటిసి వరప్రసాద్ సూడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి మంగళగూడెం సర్పంచ్ ఎండపల్లి రాధిక పిఎసిఎస్ చైర్మన్ జర్పుల లక్ష్మణ్ మరేమ్మ గుడి చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు ఎంపీటీసీ సైదాబీ పిఎసిఎస్ డైరెక్టర్ ఎండపల్లి రవి ఉప సర్పంచ్ ఉపేందర్ ముత్యం కృష్ణారావు కొప్పుల ఆంజనేయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...





## బాధ్యతలు స్వీకరించిన సింగరేణి జి ఎం షాలేం రాజు

**సత్తుపల్లి జూన్ 20(మనం న్యూస్) :** ఇటీవల ఇల్లందు ఏరియా నుండి కొత్తగూడెం ఏరియా కి బదిలీ పై వచ్చిన యం షాలెం రాజు జనరల్ మేనేజర్ గా సత్తుపల్లి జెవిఆర్ ఓసి ని మంగళవారం ఉదయం సందర్శించారు, ముందుగా జేవియర్ ఓసిపిఓ వెంకటాచారి, తోటి సిబ్బందితో కలిసి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు, అనంతరం జనరల్ మేనేజర్ అధికారులతో జేవిఆర్ఓసి గురించి నిర్దేశించిన టార్గెట్లు గురించి సుదీర్ఘంగా చర్చించారు, అదేవిధంగా పని సకాలంలో కార్మికుల రక్షణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, జే వి ఆర్ ఓ సి లో ఈ పి సి , సి హెచ్ పి అని సందర్శించారు,ఈ కార్యక్రమంలో వై రఘురాం రెడ్డి ఏజీఎం, జీవి కోటిరెడ్డి జిఎం, వెంకటాచారి పిఓజేవిఆర్ఓసి, పి నరసింహారావు కాలరీస్ మేనేజర్, ఎం వీరయ్య మేనేజర్ ఆపరేషన్, లక్ష్మణ్ మూర్తి ,జి . దుర్గాప్రసాద్ సోమశేఖర్, జీవి రావు మధుసూదన్ రావు, వేమా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,....



# అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం తెలంగాణ...

## ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియా

**గార్ల, జూన్,20(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాతనే ప్రాంతాల అభివృద్ధి వేగవంతం అయిందని, అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం తెలంగాణ రాష్ట్రమని ఇల్లందు శాసనసభ సభ్యురాలు బానోత్ హరిప్రియా అన్నారు. మంగళవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ విద్యా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మన ఊరు మన బడి మోడల్ పాఠశాలను ఎమ్మెల్యే హరిప్రియా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంఎల్ఏ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని. మౌలిక వసతుల కల్పనతో చేపట్టిన పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలను వినియోగించుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత విద్య అభ్యసించాలన్నారు. విద్యార్థుల పౌష్టిక ఆహారం కోసం రాగి జావ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, గార్ల-1 ఎంపిటీసీ శీలంశెట్టి రమేష్, ఏఎంసి వైస్ చైర్మన్ గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోజ్యా నాయక్, ఎంఇఒ పూల్ చంద్, ఎంపిడిఒ రవీందర్, ఇన్చార్జ్ తహశీల్దారు వీరన్న ఐటిడిఏ ఏఈ శ్రీనివాస్, ఉపాధ్యాయులు మాలోత్ శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి పెద్ద పీట వేసిన నాయకుడు కేసీఆర్

## ప్రభుత్వ పాఠశాలలో రూపురేఖలు మారాయి

## మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి.....



**తొర్రూర్, జూన్ 20 (మనం న్యూస్):** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం పురస్కరించుకొని ఎంపీపీ ఎస్ స్కూల్, కేజీబీవీ స్కూల్, జడ్.పి.హెచ్.ఎస్. స్కూల్, ఆడబడి స్కూల్, అన్నారం రోడ్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే స్కూల్ లలో జెండా ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో గత ప్రభుత్వాలు విద్యకు సరైన ప్రాధాన్యత కల్పించ లేకపోయారని, ఈ ప్రాంతం నుండి విద్యార్థులు హైదరాబాద్ వంటి ప్రాంతాలలో వెళ్లి విద్యను అభ్యసించేవారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో విద్యారంగానికి ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ం ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధన ప్రారంభించడంతో విద్యార్థుల నమోదు సంఖ్య పెరుగుతుందన్నారు. గురుకులాల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత స్థాయిలో ఎదగాలని, మంచి ప్రభుత్వ ఉద్యోగం సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూసాని రాము, తునం రోజా, కొలుపుల శంకర్, నాయకులు జై సింగ్ నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బొంపల్లి వెంకటేశ్వర్లు, రాజ సుకన్య, శైలజ, గుంటుక యాకయ్య, రవీందర్ రెడ్డి, అయా పాఠశాల టీచర్లు, పాల్గొన్నారు

# పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి...

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ర్యాలీ

**గార్ల, జూన్ 20(మనం న్యూస్) :** అవాస్తవాలు అభూతకల్పనలు మాని యుద్ధ ప్రాతిపదికన పాకాల ఏటిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారంనాడు రాంపురం పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ధర్నా చేసి ఇన్‌ఛార్జి తహశీల్దారు వీరన్నకు వినతి పత్రం అందజేశారు.




అనంతరం ఐలయ్య, సత్యనారాయణలు మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి చేశామని దశాబ్ది సంబరాలు జరుపుతున్న ప్రభుత్వం శుష్క వాగ్దానాలు శూన్యాసాలు చూపుతోందని అన్నారు. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ 20 సంవత్సరంలో మద్దివంచ గ్రామస్తులు లక్కం పెంటయ్య కూతురు శంకరమ్మ వరద ఉధృతితో పాకాల దాటలేక రైల్వే బ్రిడ్జి ప్రక్కన నడుస్తుండగా రైలు ప్రమాదంలో చనిపోయారని నాటినుండి నేటి వరకు రెండు దశాబ్దాల కాలంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. వరదల ఉధృతితో రైల్వే ట్రాక్ పై నడవడం వలన అనేకమంది మృత్యువాత పడ్డారని అన్నారు. 24 గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉన్న మండల కేంద్రానికి దగ్గరగా ఉన్న హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించడంలో పాలకులు మీనమేషాలు లెక్కబెడుతున్నారని అన్నారు. బ్రిడ్జి లేకపోవడం వలన సంవత్సరంలో 6 నెలల పాటు బయ్యారం డోర్నకల్ నుండి గార్లకు చేరుకోవాలంటే 25 కిలోమీటర్ల దూరం వస్తుందని, ఇది వ్యయ ప్రయాసలకు కూడుకున్నదని అన్నారు. బయ్యారం సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బ్రిడ్జికి నిధులు మంజూరు చేశామని ప్రకటించారని ఈ ప్రకటనతో గులాబీ దళం బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారని ఈ సంతోషం మూడు నాళ్ళ ముచ్చటగానే మారిందని అన్నారు. పాలకవర్గాల డొల్లతనాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్ పార్లమెంటు సభ్యురాలు కవిత ఎమ్మెల్యే హరిప్రియ హై లెవెల్ బ్రిడ్జి గురించి చింతాకు అంతా కూడా పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. త్వరలో బ్రిడ్జి నిర్మాణం చేయకపోతే మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గౌని భద్రయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు జడ ఐలమ్మ ,సర్పంచ్ కుసిని బాబురావు, గౌని మల్లేష్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మధు, పి డి ఎస్ యు నాయకులు రఫీ, మైబెల్లి, రవి, బావ సింగ్, పంచాయతీ ఉపాధ్యక్షులు భీముడు, నాగలక్ష్మి, గవిని పిచ్చమ్మ , బిఎస్పి పార్టీ మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న, వెంకటరమణ, ఉమా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## తహశీల్దార్‌ను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



**మహబూబాబాద్, జూన్ 20(మనం న్యూస్) :** మహబూబాబాద్ తహశీల్దార్ ఇమ్మానియేల్ ను మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఇటీవల తహశీల్దార్‌పై జరిగిన దాడిని ఆయన అడిగి తెలుసుకున్నారు. సలారు తండా సమీపంలో కోర్టు స్థల పరిశీలన కోసం వెళ్లిన తహశీల్దార్ పై దాడి జరగడం దురదృష్టకరమని చైర్మన్ అన్నారు. తహశీల్దార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## కనుమరుగైన కవులు గ్రంథాలయాలలో కనిపిస్తారు

### జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**మహబూబాబాద్, జూన్ 20 (మనం న్యూస్) :** కవులు కనుమరుగై పోయినా వారి కవిత్వాల రూపం లో గ్రంథాలయాలలో కనిపిస్తారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో విద్య దినోత్సవం సందర్భంగా కవులకు కవి సమ్మేళనం కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తెలంగాణ తల్లి, సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు కవులు, కళాకారులు కాల గమనంలో కనుమరుగైన వారి వచన, రచన సౌరభాన్ని నిత్య నూతనంగా ప్రజలకు పంచి పెట్టడంలో పౌ ర గ్రంథాలయులు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయని అన్నారు.కవి సమ్మేళనం లో పాల్గొన్న కవులందరూ తమ రచనల్లోని కవిత్వం, పద్యరత్నాలను గానం చేశారు. పాల్గొన్న కవులందరిని చైర్మన్ శాలువా ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అనంతరం లైబ్రరీలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను కవులతో పాటు విద్యార్థిని, విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకమండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్ పెద్ది సైదులు లైబ్రేరియన్ జి విజేందర్ సి హెచ్ రవి రుద్రారపు వీరేందర్ భూలక్ష్మి జి కె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్ బాల్ సిసి కోర్టుకు 10 లక్షల మంజూరు.....

### ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



**గార్ల, జూన్ 20 (మనం న్యూస్):** గార్ల బాస్కెట్ బాల్ సిసి కోర్టు నిర్మాణానికి సిడిపి నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఇల్లందు శాసనసభ సభ్యురాలు బానోత్ హరిప్రియా అన్నారు. మంగళవారం నాడు స్థానిక జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో గల బాస్కెట్ బాల్ క్రీడా ప్రాంగణం శిధిలావస్థలో ఉండటంతో క్రీడాకారుల ఆహ్వానం మేరకు వచ్చిన ఎమ్మెల్యే హరిప్రియా క్రీడాకారులతో మాట్లాడుతూ కోర్టు అభివృద్ధికి సిడిపి నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు సూత్రపు జయశంకర్, ఉప్పరి శ్రీనివాస్, రమేష్, ఆశీష్ జైన్, రాము, శేఖర్, ఉమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికే అహర్నిశలు కృషి

## – సమస్యలు పరిష్కరించేందుకే వస్తున్నా
## – డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**మరిపెడ, జూన్ 21(మనం న్యూస్):** గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు, ప్రజల కోసమే వస్తున్నా అని, రెడ్యానాయక్ అంటేనే అభివృద్ధి అని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండలంలోని తండ ధర్మారం, బాలిని ధర్మారం, ఎడ్జెర్ల, లచ్చ తండా, గుర్రప్పతండా తదితర గ్రామ పంచాయతీల పరిధిలో పలు అభివద్ధి కార్యక్రమాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పల్లెలను అభివృద్ధి చేసుకున్నామని, గ్రామాలు సైతం పట్టణాల రీతిలో అభివృద్ధి చెందుతున్నాయంటే అది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పతనమే అన్నారు. ప్రతి గిరిజన కుటుంబానికి అండగా ఉంటానని, నేడు నియోజకవర్గంలోని ప్రతి గడపకు సంక్షేమం అందిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ ప్రజల ప్రభుత్వమని నియోజకవర్గంలోని ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వారికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నాన్నారు. నేడు నియోజకవర్గంలో ప్రతి గడపకు సంక్షేమం అందించానని, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్న తనకు ప్రజలే అండగా ఉంటారన్నారు. మరో మారు డోర్నకల్ గడ్డ మీద రెడ్యానాయక్ గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లోని నిరుపేదలకు, ఇళ్లు లేని వారికి డబుల్ ఇళ్లు అందిస్తామన్నారు. ప్రతి తండాకు రోడ్డు వేశానని, ఇంకా మిగిలి ఉన్న అంతర్గత రోడ్లను సైతం త్వరలోనే పూర్తి చేస్తానన్నారు. అనంతరం తనకు ఘన స్వాగతం పలికిన ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు, నాయకులకు, పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, రామడుగు అచ్యుతరావు, ఆయూబ్ పాష, శ్రీ రంగా రెడ్డి, సుధీర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, తండ ధర్మారం సర్పంచ్ లక్ష్మి లక్పతి, బాలిని ధర్మారం సర్పంచ్ ధార ఆనంద్, గుర్పతండా సర్పంచ్ రమేష్, ఎడ్జెర్ల సర్పంచ్ అనుషా వెంకన్న, ఉపసర్పంచ్ లు సాలమ్మ, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ బానోత్ సింధూ, బీఆర్ఎస్ నాయకులు మంగీలాల్, రామన్న, ఎంపీడీవో కేలోత్ ధన్సింగ్, తహసీల్దార్ రాంప్రసాద్, విద్యుత్ ఏఈ పావని, మిషన్ భగీరథ ఏఈ రాకేష్, ఏపీవో మంగమ్మ, ఆర్ అండ్ బీ అధికారి శివకుమార్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ మున్సిపాలిటీకి రెండు అవార్డులు

## మున్సిపల్ చైర్మన్ కమిషనర్ లను అభినందించిన వార్డ్ కౌన్సిలర్లు



**మహబూబాబాద్ జూన్ 20 (మనం న్యూస్) :** మ ు హ బ ూ బా బా ద్ మున్సిపాలిటీకి రెండు అవార్డులు దక్కాయి ఒకటి పట్టణ ప్రగతి కాగా హరితహారం కార్య క్రమాన్ని విజయవంతంగా చేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రెండు ఉత్తమ అవార్డులను ప్రకటించింది. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ కౌన్సిలర్ లు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కమిషనర్ ప్రసన్నారాణి లను మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వాడు కౌన్సిలర్లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో రెండు ఉత్తమ మున్సిపాలి టుటీ అవార్డులను అందుకోవడం అభినందనీయమని తెలిపారు.

# పట్టపగలే.. దొంగల బీభత్సం



**తొర్రూర్ జూన్ 20 ( మనం న్యూస్):** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బస్టాండ్ సమీపంలో గల, బీరప్ప నగర్ కాలనీలో, మంగళవారం ఉదయం సుమారు తొమ్మిది నుండి పదిన్నర గంటల సమయంలో, భార్యాభర్తలు ఇరువురు లేని సమయంలో, కొందరు దొంగలు, ఇంటికి తాళం పగలగొట్టి, ఇంట్లో అప్పుగా తెచ్చుకున్న పదివేల రూపాయలను, సుమారు 5 లేదా 7 తులాల బంగారం వెండి ఆభరణాలను, దొంగిలించారు. ెంకటేశ్వర్లు అనే వ్యక్తి, బీరప్ప నగర్ లో నివాసం ఉంటుండగా, తన భార్య మనీ, నాలుగిండ్లలో, పాచి పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. మనమ్మ పనిని ముగించుకొని ఇంటికి రాగానే పరిస్థితి చూసి వెంటనే, తన భర్త సహాయంతో, 100కు డయల్ చేసి, సమాచారం ఇచ్చారు, ఇచ్చిన వెంటనే, పోలీస్ సిబ్బంది దొంగతనం జరిగిన తీరును, క్లూ, టీం తో, విచారణ చేపడుతున్నారు, దొంగలను అతి త్వరలో పట్టుకుంటామని, బాధితులకు పోలీసులు హామీ ఇచ్చారు.

# ఆస్తిపాస్తుల కన్నా పిల్లల చదువే మిన్న

## ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన కేసీఆర్
## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
## మంచి చదువుతో ఉన్నత స్థానం : కలెక్టర్ శశాంక



**పెద్దవంగర, జూన్ 20, (మనం న్యూస్):** తల్లిదండ్రులకు ఆస్తిపాస్తులు కన్నా పిల్లల చదివే మిన్న అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు, మంగళవారం రోజున మండలంలోని గంట్లకుంట్లలో పల్లె దవఖానాను, ఆర్.సి తండా, బావోజి తండా, బొమ్మకల్లు లో గ్రామపంచాయతీ భవనాలను, పోచారం గ్రామంలో బ్రిడ్జి నిర్మాణ పనులకు, జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి ప్రారంభించారు,చిన్నవంగర గ్రామంలో నూతన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించి విద్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు, మున విద్యా శాఖ, దేశంలోనే ఆదర్శంగా నిలిచిందనిమన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ. 7 వేల 289 కోట్లు కేటాయించామని,మొదటివిడతగా 9 వేల 123 పాఠశాలలో రూ. 3 వేల 495 కోట్లతో పనులు చేపట్టడం జరిగిందని, పాఠశాలలో మౌలికవసతులు, వంట గదులు, ఆధునాతన తరగతులు, డిజిటల్ గదులు, ఫర్నీచర్, డ్యుయల్ డెస్క్ లు, గ్రీనరీ, త్రాగు నీటి సౌకర్యాలు, లైబ్రరీ, టాయిలెట్స్ అన్ని సౌకర్యాలు కార్పోరేట్ స్థాయికి దీటుగా ఉండాలన్నదే కేసీఆర్ ఉద్దేశమని,గ్రామ పరిపాలన వ్యవస్థ, స్థానిక సంస్థల అభివృద్ధి, స్థానిక సంస్థల పురోగతికి నిధులు మంజూరు చేస్తూ సీఎం కెసిఆర్ అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనంత గా కృషి చేస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు, రాష్ట్రంలో 640 కోట్ల రూపాయల విలువైన 4,203 గ్రామపంచాయతీ భవనాలు నిర్మిస్తున్నామని,ఇందులో 111 కొత్త గ్రామపంచాయతీ భవనాలను నిర్మిస్తున్నామని, రాష్ట్రంలో 3,146 ఆదివాసి గూడాలు





తండాలను కొత్త గ్రామపంచాయతీలను చేశారని, ఇప్పుడు ఆ కొత్త గ్రామపంచాయతీలన్నీ అద్భుతంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి వివరించారు. గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్, నర్సరీలు, డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలు, కల్లాలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు వంటి వాటిని ఇంతగా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ కు, ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని మంత్రి ఎర్రబెల్లి ప్రజలను కోరారు. ప్రజలు గత ప్రస్తుత పాలన అభివృద్ధిని అంచనా వేసి విశ్లేషించాలని, మంచిని మంచిగా చెడును చెడుగా చూడాలని, అభివృద్ధికి పాటుపడిన వారికి అండగా నిలవాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఎమ్మార్వో రమేష్ బాబు, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్యా శర్మ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య,ఆర్డీవోలు ఆయా శాఖల ఉన్నతాధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరికలు



**పెద్దవంగర, జూన్ 20, (మనం న్యూస్),** పెద్ద వంగర మండల కేంద్రానికి చెందిన యువకులు జనసేన పార్టీలో చేరారు, మంగళవారం రోజున మండల కేంద్రానికి చెందిన 20 మంది యువకులు రాజశేఖర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్దురి నగేష్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో సాయికిరణ్, రమేష్, చింతల మధు, అశోక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు



**మహబూబాబాద్ జూన్ 20:(మనం న్యూస్) :** పేదలకు ఇల్లు ఇంటి స్థలాలు ఇ వ్వా లని సిఐటియూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆకుల రాజు అధ్యక్షతన జిల్లా సమావేశం నిర్వహించడం జరిగినది .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వంగూరి రాములు పాల్గొని మాట్లాడుతూ. మహబూబాబాద్ పట్టణంలో మూడు సెంటర్లలో సిపిఎం సిఐటి యు ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలంలో కార్మికులు కష్టజీవులు పేదలు మధ్యతరగతి కార్మికులు మధ్యతరగతి ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటుంటే పోలీసులు రెవిన్యూ, మున్సిపాలిటీ, అధికారులు పేద ప్రజలు వేసుకున్న గుడిసెలను పూర్తిగా నేలమట్టం చేయడం జరిగిందన్నారు. ఈ తెలంగాణ ప్రభుత్వం గుడిసె వేసుకున్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ పట్టాలిచ్చి ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారిపై దాడులు దౌర్జనలు చేస్తూ గుడిసెలను కూల్చడం సరికాదన్నారు. అనేక ప్రభుత్వ భూములను అన్యక్రాంతం చేసి లక్షలకు లక్షల రూపాయలకు అమ్ముకుంటా ఉంటే చూసిచూడనట్లుగా ఉన్నటువంటి ఈ రెవిన్యూ డిపార్ట్మెంట్ ఈరోజు 80 గజాల స్థలం కోసం పేదలు వేసుకుంటే వారిపైన ఈ ప్రభుత్వం ఉసిగొలిపి వారిపై దాడులు చేయించడం సరికాదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదలేసుకున్న ప్రతి గుడిసె కు పట్టాలి ఇవ్వాలని ఇంటి నెంబర్లు ఇవ్వాలని ఇల్లు లేని నిరుపేద కార్మికులకి వెంటనే ఇల్లు స్థలాలు ఇవ్వాలని ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఇలా చేయని యెడల రేపు రాబోయే కాలంలో ఈ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి కుమ్మరి కుంట్ల నాగన్న సరోజ వెంకన్న జయరాజు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆధ్యాత్మిక సౌరభం



## అన్ని మతాలకు చిరునామా తెలంగాణా
## ధర్మ పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి
## నేటి అధ్యాత్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి
## బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఎంపీ నామ

**ఖమ్మం, జూన్ 20(మనం బ్యూరో)** :సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకుపోతున్న తెలంగాణా రాష్ట్రం ఆధ్యాత్మిక పర్యాటక రంగంలోనూ అద్భుతమైన ప్రగతిని సాధిస్తోందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం జరగనున్న ఆధ్యాత్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం ఇక్కడపత్రికలకు ప్రకటన విడుదల చేశారు. ప్రత్యేక నిధులతో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసు కుందన్నారు. కామన్ గుడ్ ఫండ్ పథకం కింద దూపదీప నైవేద్యం, ఆలయాలు అభివృద్ధికి, నిర్వహణకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా తెలంగాణా దేశానికే ఆదర్శవంతమైన ఆధ్యాత్మిక, ధార్మిక కేంద్రంగా విలసిల్లు తోందని అన్నారు. సీఎం కేసీఆర్ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలోని అన్ని ప్రముఖ మతాలకు తెలంగాణా రాష్ట్రం చిరునామాగా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు, మసీదులు, చర్చిల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. దేవాలయాల పునరుద్ధరణ, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలతో తెలంగాణ ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందని ఎంపీ నామ అన్నారు. ములుగు జిల్లాలోని సుప్రసిద్ధ రామప్ప దేవాలయాన్ని చారిత్రక కట్టడంగా యునెస్కో ప్రకటించడంతో అంతర్జాతీయ టూరిస్టులకు ప్రత్యేక ఆకర్షణగా మారిందని నామ అన్నారు. విశ్వనగరమైన హైదరాబాద్ కు నలువైపులా టెంపుల్ టూరిజం అపూర్వ రీతిలో అభివృద్ధి జరిగి సరికొత్త పర్యాటకులను ఆకర్షించే అద్భుత నిర్మాణాలు తెలంగాణాకు అదనపు ఆకర్షణగా మారాయన్నారు. అద్భుత రీతిలో పునర్ని ర్మితమైన యాదాద్రి లక్ష్మి నరసింహాలయం, కొత్తగా నిర్మించిన బుద్ధవనం అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం, ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం శాంతి కన్హా ఆశ్రమం, హైదరాబాద్ కు దక్షిణ మార్గంలో శంషాబాద్ ముచ్చింతల్ వద్ద నిర్మించిన అతిపెద్ద రామానుజుల వారి విగ్రహం, యునెస్కో ఇటీవల ప్రపంచ వారసత్వ సంపదగా ప్రకటించిన రామప్ప దేవాలయాలు దేశ, విదేశాల్లోని హిందువులతో పాటు, సంస్కృతీ, సాంప్రదాయాలను ఇష్టపడే ఆధ్యాత్మిక పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే ఈ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలను పెద్ద సంఖ్యలో సందర్శిస్తున్నారని నామ చెప్పారు. ఇటీవల హైదరాబాద్ లో 9 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో నిర్మించిన బ్రాహ్మణ సదన్ ప్రముఖ ధార్మిక కేంద్రంగా మారిందని చెప్పారు. మహమ్మ దీయులకు చెందిన మక్కా మసీద్ తోపాటు ఎన్నో ప్రఖ్యాతమైన మసీదులు, దర్గాలు, కుతుబ్షాహీ సమాధులు ఇప్పటికీ పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్నాయని చెప్పారు. సుప్రసిద్ధ మెదక్ చర్చి తోపాటు అద్భుత పాశాత్య నిర్మాణ శైలితో నిర్మించిన హైదరాబాద్ లోని అత్యంత పురాతన చర్చిలు నిత్యం సందర్శకులతో సందడిగానే ఉంటాయన్నారు. హిందూ, బౌద్ధ, జైన, పారసీ ఇలా, అన్ని మతాలకు చెందిన చారిత్రక కట్టడాలు కలిగిన రాష్ట్రంగా పర్యాటకపరంగా దేశంలోనే తెలంగాణాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో మొదటిసారి పూర్తి ప్రభుత్వ ఖర్చుతో నిర్మించిన అతిపెద్ద దేవాలయం యాదాద్రి కావడం విశేషమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పంతో యాదాద్రిగా మారిన యాదగిరిగుట్ట రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. ఈ పునర్నిర్మిత ఆలయాన్ని సందర్శించేందుకై దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని అన్నారు. నాగార్జున సాగర్ లెఫ్ట్ బ్యాంక్ వద్ద బౌద్ధవనం ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. పూర్తిగా బౌద్ధ సంస్కృతిని ప్రతిబింబించే ఈ అంతర్జాతీయ బౌద్ధ కేంద్రం ప్రపంచశ్రేణి బుద్ధపర్యాటక ప్రాంతంగా ఇప్పటికే ప్రాచుర్యం పొందింద న్నారు. ముచ్చింతల్ లో సర్వాంగ సుందరంగా నిర్మించిన రామానుజుల వారి సమతా మూర్తి విగ్రహం కూడా తెలంగాణకు ప్రత్యేక ఆకర్షణగా మారిందని నామ పేర్కొన్నారు.

# నేడు రామాలయంలో జిల్లా స్థాయి ఆధ్యాత్మిక వేడుకలు



**భద్రాచలం, జూన్ 20(మనం న్యూస్) :** తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం చివరి రోజు ఆధ్యాత్మిక దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి కార్యక్రమాన్ని భద్రాద్రి రామాలయంలో నిర్వహించాలని కలెక్టర్ అనుదీప్ కోరినట్లు శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం ఈ ఓ రమాదేవి తెలిపారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలోని చిత్రకూట మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 2 నుండి ప్రతి రోజు ఒక ప్రత్యేక కారక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. చివరి రోజు బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడంతో, జిల్లా స్థాయి కార్యక్రమాన్ని రామాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం ఉదయం ప్రచార రథం ద్వారా గ్రామ ప్రదక్షిణ, ఆలయంలో ప్రత్యేక పూల అలంకరణ, వేదపారాయణం, సువర్ణ పుష్పర్చన, కళ్యాణంలో సంకల్పం, పుష్యమి ని పురస్కరించుకొని పట్టాభిషేకం, సుదర్శన హోమం, విష్ణు సహస్ర నామ పారాయణం జరుగుతుందని పేర్కొన్నారు. సాయంత్రం వైకుంఠ ఏకాదశి ద్వారం దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర శ్రేయస్సు, అభ్యుదయం కోరుకుంటూ బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓలు శ్రావణ్ కుమార్, భవాని రామకృష్ణ, ఈ ఈ రవీందర్, స్థానాచార్యులు స్థల సాయి, కృష్ణమా చార్యులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలు తనిఖీ



**ఏన్కూరు, జూన్ 20(మనం న్యూస్):** మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను, సొసైటీ కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయనిర్మల మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల లైసెన్సులతో పాటు స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్, గోడౌన్లు, పిఓస్ స్టాక్, సేల్ ను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మండలంలోని రైతులందరూ స్థానిక డీలర్ల వద్ద వ్యవసాయ ఉత్పాదకాలు కొనుగోలు చేసినప్పుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మోసపూరితమైన వ్యక్తుల నుండి ఎటువంటి విత్తనాలు కొనుగోలు చేయకూడదని తెలిపారు. డీలర్ల వద్ద నమూనాలు తీసి ల్యాబ్ కు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత, వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు వి.బాబురావు, మండల వ్యవసాయ అధికారి ఏ.నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు : ఏవో వెంకన్న



**కేసముద్రం, జూన్ 20 (మనం న్యూస్ ) :** ఈ సంవత్సరము, వానాకాలములో సాధారణ వర్షపాతము నమోదు కావచ్చని, వాతావరణ శాఖ వారు ప్రకటించారు.కేరళను జూన్ 1వ తేదీన తాకవలసిన ఋతుపవనాలు ఈ సారి 8వ తేదీన తాకినాయి. అయితే, ఈ సమయంలో గుజరాత్ తీరంలో ఏర్పడిన తుఫానుల వలన మన రాష్ట్రంలోకి ఇప్పటివరకు ఋతుపవనాలు ప్రవేశించలేదు. కాని రెండు మూడు రోజులలో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వారు తెలియజేస్తున్నారు. వివిధ పంటలను విత్తుకోవడానికి సమయం దాటిపోలేదు. కాబట్టి రైతులు ఆందోళన చెందవలసిన అవసరము లేదని ఏఓ వెంకన్న తెలిపారు. పంటల వారీగా, వారు రైతులకు ఇస్తున్న సలహాలు ...

వరి:‘ ఇప్పుడు నార్లు పోసుకోవాలనుకునే రైతులు కేవలము స్వల్పకాలిక (125 రోజుల కన్నా తక్కువ) వరి రకాలను మాత్రమే విత్తుకోవాలి.‘ నేరుగా విత్తు పద్ధతులపై (దమ్ముచేసి లేదా దమ్ము చేయకుండా) రైతాంగం శ్రద్ధ వహించాలి

ప్రత్తి:‘ జూలై 20వ తేదీ వరకు విత్తుకోవచ్చు.‘ తేలిక నేలల్లో 50–60 మి.మీ., బరువు నేలల్లో 60–75 మి.మీ. వర్షపాతము నమోదు అయిన తర్వాత మాత్రమే ప్రత్తిని విత్తుకోవాలి.‘ ప్రత్తిలో అంతర పంటగా కంది మంచి లాభాలు ఇస్తుంది. కాబట్టి అంతర పంటల సాగు చేపట్టాలి.‘ కంది పంటను పెసర, మినుము, వేరుశనగ, ప్రత్తి, ఆముదము మరియు ఇతర పంటలతో అంతర పంటగా విత్తుకోవచ్చు. ‘ సరైన యాజమాన్య పద్ధతులు చేపట్టడం ద్వారా ఆగష్టు 15 వరకు కందిని విత్తుకోవచ్చని రైతాంగం గుర్తుంచుకోవాలి.

సోయాచిక్కుడు:‘ జూన్ నెల చివరి వరకు విత్తుకోవచ్చు. సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టి జూలై మొదటి వారము వరకు కూడా సోయాలో మంచి దిగుబడులు సాధించవచ్చు.

మొక్కజొన్న:‘ జూలై 15 వరకు మొక్కజొన్నను విత్తుకోవచ్చు.‘ నీటి ఎద్దడిని మొక్కజొన్న తట్టుకోలేదు. కాబట్టి, బోదె మరియు సాళ్ళ పద్ధతి ఆచరించడం ద్వారా పంటకు ఎక్కువ కాలం తేమ అందుబాటులో ఉంచవచ్చు.

పెసర, మినుము:‘ జూలై 15 వరకు విత్తుకోదగ్గ పంటలు‘ సరైన మొక్కల సంఖ్యను పాటించడం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చు.ఇతర ఆరుతడి పంటలైన ఆముదాలు, ప్రొద్దుతిరుగుడు, ఉలువలు జూలై 31 వరకు రైతాంగం సాగు చేసుకోవచ్చు. కాబట్టి ఆందోళన పడవలసిన అవసరం లేదు.

# చెరువుమాదారం ఉన్నత పాఠశాలలో ఘనంగా విద్యా దినోత్సవం



**నేలకొండపల్లి, జూన్ 20(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని చెరువుమాదారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఈఊరి సుజాత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మనబడి పథకంలో ఎంపికై అన్ని ఆధునిక సౌకర్యాలతో, డిజిటల్ తరగతి గదులతో విద్యాభివృద్ధికి, మానసిక వికాసానికి తోడ్పడుతున్న చెరువుమాదారం ఉన్నత పాఠశాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. మన ఊరు మనబడి పథకంలో భాగంగా ప్రభుత్వం సమకూర్చిన డిజిటల్ తరగతి గదులను ప్రధానోపాధ్యాయురాలు రావెళ్ల కరుణకుమారి, ఎస్ఎంసి చైర్మన్ షేక్ లాల్ బి, సర్పంచ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గత ఏడాది 10వ తరగతిలో అత్యధిక జిపిఎ సాధించిన కే అమూల్య, కే నందినిలకు నగదు పురస్కారం అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్తేజపరిచాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు నాయకులు పై భౌతిక దాడులపై రైతుసంఘం నిరసన

**ఖమ్మం, జూన్ 20(మనం న్యూస్):** త్రిపుర రాష్ట్రంలో ఎన్నికల అనంతరం రైతు సంఘం నాయకులపై భౌతిక దాడులు, ఇండ్లు విధ్వంసం కు నిరసనగా అఖిల భారత కిసాన్ సభ జాతీయ కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఖమ్మంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ త్రిపుర ప్రభుత్వ అండతో వామపక్ష పార్టీల కార్యకర్తలు, రైతు సంఘం నాయకులపై బిజెపి భౌతిక దాడులు చేస్తూ, ఇండ్లు విధ్వంసం చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష పార్టీలకు ఓట్లు వేసిన ప్రజలపై దాడులను ఖండిరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, వాసిరెడ్డి వర ప్రసాద్, తాళ్ళపల్లి కృష్ణ, కుసుపూడి మధు, తోట నాగేశ్వరరావు, చెరుకూరి మురళి, తాతా తిలక్ తదితరులు పాల్గొన్నారు